లక్ష్మీ నరసింహుడికి లక్ష పుష్పార్చన


స్వామివారికి లక్ష పుష్పార్చన చేస్తున్న అర్చకుడు

యాదగిరిగుట్ట, అక్టోబర్ 28 : లక్ష్మీ నరసింహస్వామి ప్రధానాయంలో సోమవారం ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం లక్ష పుష్పార్చనను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. స్వామి, అమ్మవార్ల సహస్రనామ పఠనం చేసి వివిధ రకాల పూలతో లక్ష పుష్పార్చన పూజలు నిర్వహించారు. తెల్లవారుజామున స్వామి వారికి సుప్రభాత సేవ నిర్వహించారు. నిజాభిషేకం, తులసి సహస్రనామార్చన, అమ్మవారికి కుంకుమార్చన, ఆంజనేయస్వామికి సహస్ర నామార్చన చేశారు. సుదర్శన నారసింహహోమాన్ని జరిపి, సుదర్శన ఆళ్వారులకు కొలుస్తూ హోమం చేపట్టారు. అనంతరం నిత్య తిరుకల్యాణోత్సవం చేశారు. సాయంత్రం నిర్వహించిన వెండి మొక్కు జోడు, దర్బార్ సేవల్లో భక్తులు హాజరై తరించారు. రాత్రికి శయనోత్సవం జరిపి ఆలయానికి ధ్వారబంధనం గావించారు. స్వామివారిని సుమారు 9 వేల మంది భక్తులు దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. స్వామివారి ఖాజానాకు అన్ని విభాగాలను కలుపుకుని రూ. 15,74,509 ఆదాయం సమకూరిందని ఆలయ అనువంశికధర్మకర్త బి.నరసింహమూర్తి, ఈఓ భాస్కర్‌రావు పేర్కొన్నారు.

జూనియర్ సివిల్ జడ్జిగా శిరీష

జడ్జికి శుభాకాంక్షలు తెలుపుతున్న న్యాయవాదులు

రామన్నపేట, అక్టోబర్ 28 : పట్టణంలోని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌కోర్టు జడ్జీగా ఎస్. శిరీష సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ సభ్యులు అమెకు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎంఏ మజీద్, కార్యదర్శి కేమ రామదాసు, సీనియర్ న్యాయవాదులు కంపాటి యాదగిరి, దూశర్ల నరేందర్‌రావు, జినుకల ప్రభాకర లింగయ్య, సత్తయ్య, మామిడి వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

నాయకులు, అధికారులతో ఎంఎస్ఎంఈ అసిస్టెంట్ డైరెక్టర్ సుమతి

చేనేత వస్త్రాలను నూతన డిజైన్లతో రూపొందించాలి

- ఎంఎస్ఎంఈ అసిస్టెంట్ డైరెక్టర్ సుమతి

భూదాన్‌పోచంపల్లి, అక్టోబర్ 28 : మారుతున్న కాలానికనుగుణంగా వినియోగదారుల అభిరుచుల మేరకు కొత్త డిజైన్లు, నాణ్యతతో చేనేత వస్త్రాలను రూపొందించాలని, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఎన్. సుమతి అన్నారు. పట్టణ కేంద్రంలోని పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం చేనేత డైహౌస్ భవనంలో పరిశ్రమపై ఆమె అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కామర్స్, చేనేత ఎగుమతులు, ప్రభుత్వ పథకాలు, సబ్సిడీ, చేనేత శాఖ పథకాలపై అవగాహన కల్పించారు. ప్రపంచ దేశాల్లో చేనేత వస్త్రాలకు ఆదరణ లభిస్తుందని, వస్త్రాలను ఎగుమతి చేసి కార్మికులకు ఉపాధి కల్పించాలని సూచించారు. విస్తృత సేవలు అందించేందుకు పోస్టల్ డిపార్ట్‌మెంట్ కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో పోస్ట్ ఆఫీస్ నల్లగొండ డివిజన్ సూపరిండెంట్ రఘునాథస్వామి, తెలంగాణ చాప్టర్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఎక్స్పోర్ట్ ఆర్గనైజేషన్ అధికారి కులకర్ణి, కామర్స్ ఎక్స్పోర్ట్ ప్రమోషన్ డిప్యూటీ డైరెక్టర్ సుధీర్ పాల్, ఇండస్ట్రీస్ జిల్లా జనరల్ మేనేజర్ పి.రవీందర్, చేనేత జోలి శాఖ జిల్లా డీఓ శ్రీనివాస్, పోచంపల్లి బ్యాంక్ చైర్మన్ తడక రమేశ్, టై అండ్ డై అసోసియేషన్ అధ్యక్షుడు భారత లవకుమార్, గంజి యుగంధర్, అంకం పాండు, మెరుగు శశికళ పాల్గొన్నారు.

సానియా చదువుకు అమిత్‌రెడ్డి సాయం

సానియాకు ఆర్థికసాయం చేస్తున్న గుత్తా అమిత్‌రెడ్డి

రామన్నపేట, అక్టోబర్ 28 : మెడికల్ కళాశాలలో సీటు సాధించి ఆర్థిక ఇబ్బందితో ఫీజు చెల్లించలేక బాధపడుతున్న మండలంలోని శోభనాద్రిపురం గ్రామానికి చెందిన ఎండీ సానియా గురించి 'చదువుల తల్లికి ఆర్థిక కష్టాలు' శీర్షికన ఈనెల 28న 'నమస్తే తెలంగాణ' పత్రికలో వార్త ప్రచురితమైంది. దీనికి స్పందించిన పాడి పరిశ్రమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి వారి కుటుంబ వివరాలు తెలుసుకొని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో సానియాకు రూ.50 వేలు ఆర్థికసాయం చేశారు. అంతే కాకుండా సానియా చదువుకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. దీంతో పాటు పలువురు సానియా తండ్రి జాహంగీర్‌ను ఫోన్‌లో సంప్రదించి ఫోన్‌పే ద్వారా ఆర్థికసాయం చేస్తున్నారు.

రాయగిరిలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న రాచకొండ పోలీసులు

మహిళల భద్రతకు సమగ్ర చర్యలు : ఎస్ఐ వెంకటశ్రీను

భువనగిరి కలెక్టరేట్, అక్టోబర్ 28 : మహిళల భద్రతకు సమగ్ర చర్యలు చేపడుతూ, మానవ అక్రమ రవాణా నియంత్రణకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని రాచకొండ యాంటి ఉమెన్ ట్రాఫికింగ్ యూనిట్ ఎస్ఐ జి. వెంకటశ్రీను అన్నారు. పట్టణ పరిధిలోని రాయగిరి జడ్పీహెచ్ ఎస్ విద్యార్థులకు రాచకొండ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ యూనిట్‌పై సోమవారం నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన హాజరై మాట్లాడారు. సైబర్ బెదిరింపులు, మోసాలకు గురైతే -1930, ఉమెన్ హెల్ప్ లైన్-1091, 181, చైల్డ్ హెల్ప్ లైన్-1098, 112, డయల్-100కు తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం నీరుడు అండాలు, ఎస్ఐ కె.రాములు, ఏఎస్ఐ జి.వెంకట్ స్వామి, సిబ్బంది జి. ఈశ్వరమ్మ, కె,లలిత ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి ఆర్థికసాయం

స్నేహితుడి కుటుంబానికి ఆర్థికసాయం అందిస్తున్న మిత్రులు

రామన్నపేట, అక్టోబర్ 28 : పట్టణానికి చెందిన నల్ల సతీశ్ కుమార్ జూన్ 22న రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. దీంతో భార్య, ఐదేండ్ల కుమారుడు ఒంటరయ్యారు. అతడితో పాటు 1997-98 సంవత్సరంలో పదోతరగతి చదివిన మిత్రులు రూ.3 లక్షలు జమ చేసి సతీశ్ కుమారుడు అయాన్ పేరు మీద బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు. సంబంధిత బాండ్ పేపర్‌ను సోమవారం భార్య పూజితకు అందించారు. కార్యక్రమంలో మహేశ్వరం పాండు, గంజి శశిధర్, ఎం. మల్లేశ్, చింతకుంట్ల రాజు, శివానంద్ పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమం కోసం కృషి : మల్లేశ్ యాదవ్

భూదాన్‌పోచంపల్లి, అక్టోబర్ 28 : ప్రజా సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు పాక మల్లేశ్ యాదవ్ అన్నారు. టూరిజం కేంద్రంలో సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జిల్లా నాయకులు ఉన్నారు.

ప్రజావాణి సమస్యలపై సత్వరమే స్పందించాలి

- కలెక్టర్ హనుమంతు కే జెండగే

యాదగిరిగుట్ట : కలెక్టర్ జెండగేకు వినతిపత్రం అందిస్తున్న బీఆర్ఎస్ మల్లాపురం యూత్ సభ్యులు

భువనగిరికలెక్టరేట్, అక్టోబర్ 28 : ప్రజావాణి సమస్యలపై అధికారులు సత్వరమే స్పందించాలని కలెక్టర్ హనుమంతు కే జెండగే ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ మండలాల నుంచి వచ్చిన అర్జీదారుల నుంచి పలు సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను ఆయన స్వీకరించి మాట్లాడారు. ప్రజా సమస్యలపై అలసత్వం వహిస్తే కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు. వివిధ ప్రాంతాల ప్రజల నుంచి 35 అర్జీలు వచ్చాయని, రెవెన్యూ శాఖకు-26, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ- 3, జిల్లా సంక్షేమ శాఖ-3, విద్యాశాఖ, జిల్లా పంచాయతీ, వైద్య శాఖలకు ఒక్కొక్కటి చొప్పున ఫిర్యాదు వచ్చాయని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్, రెవెన్యూ అదనపు కలెక్టర్ పి.బెన్‌షాలోమ్, జడ్పీ ముఖ్య కార్య నిర్వహణాధికారి శోభారాణి, కలెక్టరేట్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ జగన్మోహన్ ప్రసాద్, అధికారులు, అర్జీదారులు పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీ పనులు ప్రారంభించాలని కలెక్టర్‌కు వినతి

యాదగిరిగుట్ట : బీఆర్ఎస్ పాలనలో రూ.183 కోట్లతో మండలంలోని మల్లాపురం గ్రామంలో ఏర్పాటుకు మంజూరైన వైద్య కళాశాల, 250 పడకల దవాఖానను శంకుస్థాపన చేసి వెంటనే పనులు ప్రారంభించాలని ఆ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యూత్ నాయకులు గ్రీవెన్స్‌లో కలెక్టర్ హనుమంత్ కే జెండగేకు వినతి పత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ యాదగిరిగుట్టకు మంజూరైన వైద్య కళాశాల ఏర్పాటుపై ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. ఈ విషయంలో ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య స్పందించడం లేదని, అధికారులు పట్టించుకొని పనులు ప్రారంభించాలని కోరారు. వినతిపత్రం అందించిన వారిలో నాయకులు కర్రె చంద్రశేఖర్, ఒగ్గు మల్లేశ్, దుద్దూరు శ్రీశైలం, గవ్వల శేఖర్, మోటె శేఖర్, గోపి విజయ్, కర్రె లింగం, ప్రవీణ్, బడ్ల పరశురాం, ఓరుగంటి శ్రీధర్, కర్రె చింటు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌పై ఫిర్యాదు

ఆలేరు టౌన్ : స్పెషల్ ఫీజుల పేరుతో విద్యార్థుల వద్ద నుంచి అదనపు డబ్బు వసూలు చేస్తున్నారని ఆరోపిస్తూ డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాజు ఆధ్వర్యంలో ఆలేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రాజారాంపై గ్రీవెన్స్‌లో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ డబ్బు లేక ప్రభుత్వ కాలేజీల్లో చదివే విద్యార్థుల నుంచి ప్రైవేట్ కళాశాలల తరహాలో అదనపు ఫీజులు వసూల్ చేస్తే సహించమన్నారు. వసూలు చేసిన ఫీజులను తిరిగివ్వాలని, లేదంటే విద్యార్థులతో కలిసి విద్యాశాఖ కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కాసుల నరేశ్, డీవైఎఫ్ఐ జిల్లా నాయకులు వడ్డేమాన్ విప్లవ్, భువనగిరి గణేశ్, సుందర్ తదితరులు ఉన్నారు.

పారిశుధ్య కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి : మల్లేశం

భువనగిరి కలెక్టరేట్ : పారిశుధ్య కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం అన్నారు. ఈ మేరకు గ్రీవెన్స్‌లో కలెక్టర్ హనుమంతు కె. జెండగేకు కార్మికులతో కలిసి వినతిపత్రం అందించి మాట్లాడారు. తాసీల్దార్, ఆర్డీఓ కార్యాలయాల్లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు చెల్లిస్తున్న రూ.వెయ్యికి బదులుగా కనీస వేతనం రూ.18,000 ఇవ్వాలని కోరారు. గత ఆరు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాన్ని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో స్వీపర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కౌసల్య, శంకరమ్మ, తేజ, లక్ష్మి, చంద్రకళ, వసంత, మల్లేశ్, బాలమణి పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు రాజాపేట మండల విద్యార్థులు

కార్తీక్ సాహితి లోకేశ్

రాజాపేట, అక్టోబర్ 28 : మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్‌కు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యారు. అండర్-14 విభాగంలో మండల కేంద్రానికి చెందిన ఎం.కార్తీక్, అండర్-17 విభాగంలో బొందుగులకు చెందిన ఇప్ప లోకేశ్, పాముకుంటకు చెందిన రెడ్డబోయిన సాహితి ఎంపికైనట్లు ఎంఈఓ చందా రమేశ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లిలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో వీరు ఉమ్మడి నల్లగొండ జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

పెండింగ్ డీఏలు విడుదల చేయాలి : వెంకటేశ్వర్లు

బొమ్మలరామారం : తాసీల్దార్ శ్రీనివాస్‌రావుకు వినతి పత్రం అందిస్తున్న ఉపాధ్యాయులు

బొమ్మలరామారం, అక్టోబర్ 28 : ఉపాధ్యాయులకు రావాల్సిన నాలుగు పెండింగ్ డీఏలు వెంటనే చెల్లించాలని టీపీయూఎస్ మండలాధ్యక్షుడు వెంకటేశ్వర్లు అన్నారు. ఈ మేరకు సోమవారం తాసీల్దార్ శ్రీనివాస్‌రావుకు వినతి పత్రం అందించి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు బి.నర్సింమ, సీవీ శ్రీనివాస్‌రావు, పీవీ స్వామి, వెంకటేశం పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం) : పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ టీపీయూస్ ఆధ్వర్యంలో డిప్యూటీ తాసీల్దార్ సఫియొద్దీన్‌కు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర నాయకుడు కొత్తకొండ శ్రీధర్, సభ్యులు ఉన్నారు.

భువనగిరి కలెక్టరేట్ : పట్టణంలోని తాసీల్దార్ కార్యాలయం ఎదుట టీపీయూఎస్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. అనంతరం డీటీ కల్యాణ్‌కు వినతి పత్రం అందించారు. ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించకుంటే నవంబర్ 23న ఇందిరాపార్కు వద్ద ధర్మాగ్రహ దీక్ష చేపడుతామని హెచ్చరించారు.

ధ్వంసమైనప మున్సిపల్ కార్యాలయ అద్దాలను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి, ఎస్ఐ భాస్కర్‌రెడ్డి

కట్ట మైసమ్మ దేవాలయం ఎదుట పగిలిన బీరు సీసాలు

కట్ట మైసమ్మ ఆలయంలో దుండగుల బీభత్సం

భూదాన్‌పోచంపల్లి, అక్టోబర్ 28 : పట్టణ కేంద్రంలోని కట్ట మైసమ్మ ఆలయం వద్ద గుర్తు తెలియని వ్యక్తులు ఆదివారం రాత్రి బీరు సీసాలు పగులగొట్టి బీభత్సం సృష్టించారు. ఆలయం ఎదుట, లోపల గాజు ముక్కలు వెదజల్లారు. అదే విధంగా మున్సిపల్ కార్యాలయం కిటికీ అద్దాలను ధ్వంసం చేశారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల సమీపంలో ఉన్న అంగన్‌వాడీ -1 కేంద్రం తులుపు తాళం పగులగొట్టి అందులో గుడ్లను ఉడుక బెట్టుకొని తిన్నారు. అంతే కాకుండా 150 గుడ్లు, 5 కేజీల బియ్యం, రెండు కేజీల స్నాక్స్‌ను చోరీ చేశారు. సోమవారం ఉదయం ఈ బీభత్సాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో ఎస్ఐ భాస్కర్‌రెడ్డి ఘటనా స్థలాలను పరిశీలించారు. చుట్టుపక్కల దుకాణాల్లో ఉన్న సీసీకెమేరా పుటేజీలను పరిశీలించారు. స్థానికుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని వీలైనంత త్వరలో దుండగులను పట్టుకుంటామని తెలిపారు. అయితే హిందూ దేవాలయాలపై దాడులకు పాల్పడుతున్న దుండగులను కఠినంగా శిక్షించాలని కోరుతూ స్థానిక యువకులు నేతాజీ చౌరస్తా వద్ద ధర్నా నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీశ్రీనివాస్, వైస్ చైర్మన్ బాతుక లింగస్వామి, కౌన్సిలర్లు గుండు మధు, దేవరాయకుమార్, కుడికాల అఖిలబలరాం, నాయకులు మోటే రాజు, అంకం సాయి, చేరాల సుధీర్, క్రాంతి, జింకల జై సూర్య తదితరులు ఘటనా స్థలాలను పరిశీలించారు.

విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి

- మున్సిపల్ చైర్మన్ రాజు

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్

చౌటుప్పల్, అక్టోబర్ 28 : విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. పట్టణ కేంద్రంలోని కింగ్స్ దవాఖాన ఎదురుగా ఏర్పాటు చేసిన నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను సోమవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో విద్యుత్‌శాఖ ఏఈ రాజుల సతీశ్ పాల్గొన్నారు.

రాజుకు పరామర్శ

ఆలేరు టౌన్, అక్టోబర్ 28 : పట్టణంలోని కేసీఆర్ కాలనీకి చెందిన బీఆర్ఎస్ 9వ వార్డు అధ్యక్షుడు రాజు తల్లి కమ్మలమ్మ సోమవారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి కమలమ్మ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, బీఆర్ఎస్ గుట్ట మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ మొరిగాడి మాధవీవెంకటేశ్, కౌన్సిలర్ బేతి రాములు, మాజీ సర్పంచ్ చింతకింది మురళి, నాయకులు పత్తి వెంకటేశ్, ఎండీ రియాజ్, జూకంటి వెంకటేశ్, టింకు, బోండా రాజు, కుమారస్వామి, శ్రీను, చంద్రమౌళి నాయకులు పాల్గొన్నారు.

కస్టడీలో ఉన్న ఖైదీ పరారీకి యత్నం

భువనగిరి అర్బన్, అక్టోబర్ 28 : పట్టణ సబ్ జైల్‌లో జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న ఖైదీ పారిపోవడానికి యత్నించగా పోలీసులు పట్టుకొని అరెస్టు చేసిన ఘటన సోమవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాలు.. ఈ నెల 17న పట్టణ పోలీస్‌స్టేషన్‌లో మహ్మద్ ఖాజా ఖాన్‌పై పోక్సో కేసు నమోదు కాగా జ్యుడీషియల్ కస్టడీలో భాగంగా సబ్ జైలుకు తరలించారు. ఈనెల 22న ఖాజా ఖాన్ కడుపు, ఛాతీలో నొప్పి వస్తుందని చెప్పగా జైల్ సిబ్బంది దవాఖానకు తీసుకెళ్లారు. వైద్యుడు పరిశీలించిన అనంతరం ఖాజా ఖాన్ అక్కడి నుంచి పారిపోవడానికి ప్రయత్నం చేయగా.. తేరుకున్న సిబ్బంది వెంటనే పట్టుకొని జైల్‌కు తరలించినట్లు సబ్ జైలర్ నెహ్రూ తెలిపారు.

రాజాపేట ఏఓగా పద్మజ

ఏఓ పద్మజ

రాజాపేట, అక్టోబర్ 21 : మండల వ్యవసాయాధికారిగా పద్మజ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈమె ఖమ్మం జిల్లా నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఇక్కడ ఇన్‌చార్జి ఏఓగా పనిచేసిన అపర్ణ భువగిరి జిల్లా కార్యాలయానికి బదిలీపై వెళ్లారు.

ఆర్థిక సాయం

ఆత్మకూరు(ఎం), అక్టోబర్ 28 : మండల కేంద్రానికి చెందిన గొర్రెల కాపరి మజ్జిగ యాదయ్య సోమవారం అనారోగ్యంతో మృతి చెందాడు. ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సహకారంతో అందించిన రూ.5వేలను మాజీ సర్పంచ్ జన్నాయికొడె నగేశ్ మృతుడి కుటుంబానికి అందించి నివాళులర్పించారు. అదేవిధంగా పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్‌రెడ్డి రూ.10వేలు ఆర్థిక సాయం చేశారు.

ట్రిపుల్ ఆర్‌పై చర్చను బహిష్కరించిన రైతులు

భువనగిరి అర్బన్, అక్టోబర్ 28: ట్రిపుల్ ఆర్‌లో భూములు కోల్పోతున్న బాధిత రైతులకు అవార్డును ఇచ్చేందుకు స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో రెండ్రోజుల నుంచి అధికారులు సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం భూములు కోల్పోతున్న తుక్కాపూర్ గ్రామానికి చెందిన 37 మంది రైతుల నుంచి 91 ఎకరాల భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాల్సి ఉంది. అందుకు సంబంధించిన అవార్డును రైతులకు ఇచ్చేందుకు సమావేశం ఏర్పాటు చేయగా బాధిత రైతులు ఒక్కరు కూడా రాలేదు. సమావేశాన్ని బహిష్కరించి అలైన్మెంట్ మార్చాలని ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.

నేలపైనే చే'నేత'

ప్రతి సోమవారం ప్రజావాణి సందర్భంగా చేనేత ఉత్పత్తులను విక్రయించేందుకు గత ప్రభుత్వం జిల్లా కలెక్టరేట్‌లో ప్రత్యేక భవనం (మన ఉత్పత్తులు -మన గౌరవం)ను నిర్మించింది. వీటిలో విక్రయించే చేనేత వస్త్రాలు, తదితర వస్తువులను అధికారులు, ఫిర్యాదుదారులు కొనుగోలు చేస్తుంటారు. అయితే ప్రస్తుతం ఈ భవనం వాడుకలో లేకపోవడంతో చేసేది లేక నేతన్నలు కలెక్టరేట్ భవనంలో ఒక మూలన నేలపైనే కుర్చొని ఉత్పత్తులను విక్రయిస్తున్నారు. ఇది చూసిన అర్జీదారులు, తదితరులు భవనాన్ని వాడుకలో తేవాలని కోరుతున్నారు.

- స్టాఫ్ ఫోటోగ్రాఫర్, నమస్తే తెలంగాణ

ఆర్యవైశ్యుల సేవలు అభినందనీయం

- ఎమ్మెల్యే అనీల్‌కుమార్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్ రెడ్డి

భువనగిరికలెక్టరేట్, అక్టోబర్ 28 : సమాజ అభ్యున్నతిలో ఆర్యవైశ్యుల సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే కుంభం అనీల్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండలంలోని వడాయిగూడెం గ్రామ పరిధిలో గల వాసవి నిత్యాన్నదాన సత్రంలో సోమవారం నిర్వహించిన ఆర్యవైశ్య మహాసభ జిల్లా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆయన మాజరై మాట్లాడారు. జిల్లా అధ్యక్షుడిగా మల్లగారి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి- బెజగం సంతోశ్‌కుమార్, కోశాధికారి-నోముల నవీన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ-గౌరిశెట్టి అశోక్ ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో ఇరుకుల రామకృష్ణ, ఉప్పల శారద, నాయకులు కాచం సుష్మ, ఆగిరి వెంకటేశ్, మార్త వెంకటేశం, రాములు, పోకల రామ, చీకటిమల్ల వీణ, పాలకుర్తి వేణుమాధవ్, తడక వెంకటేశ్, ఈశ్వర్ తదితరులున్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

- ఆలేరు మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ చైతన్య

రాజాపేట : ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న చైతన్య

రాజాపేట, అక్టోబర్ 28 : ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆలేరు మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఐనాల చైతన్యమహేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని రాజాపేట, రేణికుంట గ్రామాల్లో సోమవారం ఆమె ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులున్నారు.

మోటకొండూర్ : మండలంలోని కాటేపల్లి, దిలావర్‌పూర్, ఇక్కుర్తి, చామాపూర్, కదిరేణిగూడెం గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆలేరు మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఐనాల చైతన్య, డీఆర్‌డీఓ నాగిరెడ్డి ప్రారంభించారు.

మోత్కూరు : మండలంలోని పొడిచేడు గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎఫ్ఎస్ సీఎస్ చైర్మన్ పేలపుడి వెంకటేశ్వర్లు ప్రారంభించారు. కార్యక్రమంలో సంఘం సీఈఓ కొణతం వరలక్ష్మి, కొనుగోలు కేంద్రం ఇన్‌చార్జి పెండెం నరహరి, మాజీ సర్పంచ్ లెంకలపల్లి భిక్షపతి, సహకార సంఘం డైరెక్టర్ జిట్ట లక్ష్మయ్య, రైతులు దీటి సందీప్ పాల్గొన్నారు.

ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి : క్రిస్టఫర్

మాట్లాడుతున్న ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు క్రిస్టఫర్

వలిగొండ, అక్టోబర్ 28 : తెలంగాణ మలిదశ ఉద్యమంలో పాల్గొని రాష్ట్ర సాధనకు పోరాడిన ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు సంగిశెట్టి క్రిస్టఫర్ కోరారు. మండల కేంద్రంలో ఉద్యమకారులతో కలిసి సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కార్యక్రమంలో జెర్రిపోతుల కరుణాకర్, ఈతాప మల్లేశం, ఎదురుగట్ల రాములు, గంగధారి సత్తయ్య, పబ్బు లక్ష్మయ్య, లింగం, శంకర్, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

బీబీనగర్ : ఉద్యమకారులకు సీఎం రేవంత్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రభాను నాయక్ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం ఆయన విలేకరు సమావేశంలో మాట్లాడారు. కార్యక్రమంలో సోమారం శంకర్, గాండ్ల రవి, మద్దూరి జంగయ్య పాల్గొన్నారు.

వెంకటేశానికి సర్దార్ వల్లాభాయ్ పటేల్ పురస్కారం

వెంకటేశాన్ని పురస్కారాన్ని అందిస్తున్న సాహిత్య వేత్తలు

వలిగొండ, అక్టోబర్28 : మండలంలోని రెడ్లరేపాక గ్రామానికి చెందిన వర్ధమాన కవి, ర